www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 4 ఆగస్టు 2023



స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ తో కలసి జిల్లా అధికారులతో సమావేశమై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీసు పెరేడ్ గ్రౌండ్లో ఉదయం 9 గం.లకు ప్రారంభమవుతాయని అన్నారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహ, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, అడిషనల్ ఎస్.పి శ్రీనివాస రావు, నుడా విసి టి. బాపిరెడ్డి, జడ్పి సి.ఈ.ఓ చిరంజీవి ఉన్నారు.

మాట్లాడుతున్న జెసి కూర్మనాథ్

పల్లెల్లో 'స్వమిత్వ' వెలుగులు..!

బ్రిటీష్ కాలం నుంచి పల్లెల్లో గ్రామ కంఠాలు, ఇతర ప్రభుత్వ భూముల్లో నిరుపేదలు తాతల, ముత్తాల నుంచి ఇళ్లు, పశువుల పాకలు వేసుకున్నారు. దశాబ్దాలుగా భూమి తమ ఆధీనంలో ఉన్నా హక్కు మాత్రం లేదు. కేంద్ర ప్రభుత్వం సమిత్వ పథకం తీసుకొచ్చింది. దీని ద్వార గ్రామాల్లో డ్రోన్లు ద్వార సర్వే నిర్వహించి, భూమిపై ఉన్న వ్యక్తులకు ఆస్తి కార్డులు అందిస్తున్నారు. ఏడాది క్రితం జిల్లాలోని 722 గ్రామాల్లో ఇది ప్రాంభమైంది. తొలి విడతగా 145 గ్రామాలు ఈ పథకం ఎంపిక చేశారు. తొలి విడతగా 32 గ్రామాల్లో సర్వేపూర్తి చేశారు. ప్రస్తుతం 14 గ్రామాల్లో కార్డులు పంపిణీ చేస్తున్నారు.

- తొలి విడతలో 13,873 మంది ప్రయోజనం
- డ్రోన్లు సర్వే వేగవంతం
- దశాబ్దాల కల సాకారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకం ద్వారా జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద ప్రభుత్వాలు సర్వే నిర్వహించాయి., ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 960 గ్రామాలుండగా, విభజన తరువాత 722 గ్రామాలు జిల్లా పరిధిలోకి వచ్చాయి. 1941 బ్రిటీష్ కాలంలో రెవెన్యూ చట్టం ప్రకారం భూ రికార్డులు తయారు చేశారు. పల్లెల్లో నిరుపేదలు, దళితులు, గ్రామాల్లోని కంఠాలు, నత్తాలు, ఇళ్ల నిర్మాణాలు చేసుకున్నారు. పశువుల కొట్టాలు, ఇతర అవసరాలకు తమ ఆధీనంలో భూములున్నాయి. తాతల, ముత్తాల నుంచి భూమి తమదేనని చెబుతన్నా దానిపై ఎలాంటి హక్కుల్లేవు. తర తరాలుగా భూమి సంక్రమిస్తుంది. కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ, రాష్ట్ర ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం పేరుతో ఏడాది క్రితం కార్యక్రమం చేపట్టారు. డ్రోన్ల ద్వార భూ సర్వే నిర్వహిస్తున్నారు. కోర్టు కేసులు, వివాదాలు లేని భూములను గుర్తించారు. జిల్లాలో వ్యాపితంగా 722 గ్రామాలు ఈ పథకం కింద ఎంపిక చేశారు. రెవెన్యూలో సర్వేయర్ల సమస్య కారణంగా ఈ పథకం ఆలస్యంగా సాగుతోంది. రెవెన్యూ పరిధిలో భూ రీసర్వే వేగంగా సాగుతోంది. సర్వేయర్లు లేకపోయినా కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఆదేశాలతో డిపిఒ సుస్మితారెడ్డి కాస్త స్పీడ్ చేయడంతో తొలిదశ ప్రక్రియ విజయవంతంగా సాగింది. జిల్లా వ్యాపితంగా 145 గ్రామాల్లో సర్వే పూర్తి చేశారు. తొలి దశలో 32 గ్రామాల్లో 13,873 మందికి లబ్ధిచేకూరనుంది. ఆస్తి పత్రాలు అందజేస్తున్నారు. ఈ భూమిపై పూర్తి అధికారం ఉందనే చెప్పేలా కార్డులు అందజేస్తు న్నారు. ఎన్నో దశాబ్దాలుగా తమ భూములకు ఎలాంటి హక్కులేకుండా జీవిస్తున్న ప్రజలకు ఈ పథకం ద్వార ఎంతో ఉపయోగం జరుగుతోంది. గురువారం 14 గ్రామాల ప్రజలకు కార్డులు పంపిణీ చేశారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెముడుగుంట గ్రామంలో కార్యక్రమం నిర్వహిం చారు. పత్రాలు అందుకున్న ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వివాద స్పద భూముల జోలికి వెళ్లకుండా కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

చెముడు గుంటలో ఆస్తి హక్కుపత్రం అందిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

స్వమిత్వతో వేలాది మందికి ప్రయోజనం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఈ పథకం ద్వార జిల్లాలో వేలాది మంది ప్రజలకు ఉపయోగం జరగనుంది. 722 గ్రామాల్లో కేవలం 32 గ్రామాల్లోనే 13,873 మందికి ప్రయోజనం కలిగితే, మొత్తం గ్రామాల్లో వేలాది మందికి ప్రయోజనం కలగనుంది. ఆస్తి హక్కు పత్రాలు తీసుకున్న తరువాత ఆ భూమిని అమ్ము కోవచ్చు. తాకటు పెట్టుకోవచ్చు. బ్యాంకు రుణాలు తీసుకోవచ్చు. ప్రజల అవసరాలకు ఎంతో ఉపయోగపడే ఈ పథకం త్వరలో పూర్తికావాలని ప్రజలు ఆశపడుతున్నారు.

శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాం..

డిపిఒ సుస్మితారెడ్డి

స్వమిత్వ పథకం కింద, జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం కింద వేగంగా సర్వే జరుగుతోంది. ఇప్పటి వరకు 145 గ్రామాల్లో సర్వే పూర్తి చేశారు. సర్వేయర్ల సమస్య కొద్దిగా ఉన్నప్పటికీ వేగంగా పనిచేస్తున్నాం. 32 గ్రామాల్లో హక్కు పత్రాలు పంపిణీ చేయడానికి సిద్ధం చేశాం. 13,873 మంది ప్రయోజనం కలుగుతోంది. మొత్తం పూర్తి చేస్తే వేలాది మంది ప్రజలకు ఉపయోగం జరుగుతుంది. ఇప్పటి వరకు జరిగని గొప్ప కార్యక్రమం ఇది ఉన్నతాధి కారుల ఆదేశాలను అనుగుణంగా త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

టిడిపి కార్యాయలంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశ దృశ్యం

బాబు పర్యటన విజయవంత చేయాలి

నేతలతో సోమిరెడ్డి, బీద

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : టిడిపి కార్యాలయంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఉమ్మడి నెల్లూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 5న చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా పర్యటన ఏర్పాట్లు, విధివిధానాలు,ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించి చర్చించుకున్నారు. నేతలు మాట్లాడుతూ, టిడిపి హయాంలో నీటిపారుదల రంగాన్ని ఎంతో అభివద్ధి చేశామనినన సాయంత్రం 4 గంటలకు నెల్లూరు నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో చంద్రబాబు నాయుడు నీటిపారుదల రంగం పై అనుభవమున్న ప్రముఖులతో, తటస్తులతో, రైతులతో, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు, పాశం సునీల్, కావలి, కోవూరు నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు మాలేపాటి సుబ్బానాయుడు, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎలు కంభం విజయరామిరెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ జెడ్ శివప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

నెల్లూరు : స్థానిక 29/1, 29/2, 29/3 సుభాష్ చంద్ర బోస్ నగర్, మహాత్మా గాంధీ నగర్ – 1, 2 వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

రెండో రోజు కొనసాగిన సిపిఎం ప్రజా పోరు యాత్ర

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్రంలోని అధికార బిజెపి ప్రజలకు చేసిన వాగ్దానాలు, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయని సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం చేపట్టిన 'ప్రజా పోరు యాత్ర' గురువారం కొనసాగింది. రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మారెడ్డి గుంట నుంచి ప్రజా పోరు యాత్ర ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా యాత్రను చంద్ర రాజగోపాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని, నిరుద్యోగ సమస్యను నివారించేందుకు ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్ల ధనాన్ని వెనక్కు తీసుకొస్తామని చెప్పిందన్నారు. ఆ హామీలు ఏవీ అమలుకు నోచుకోలేదన్నారు. కార్పొరేట్ శక్తులకు కేంద్రం ఊడిగం చేస్తుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి ప్రజలపై పన్నులు భారాలు మోపుతుందన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్రమైన భారం మోపిందన్నారు చెత్తపై పన్ను వేసిందన్నారు. రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలకు 2024 స్వప్రయోజనాలే తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలందరినీ ఐక్యం చేసి స్థానిక సచివాలయాలు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజా పోరు యాత్ర 20,22,23,24 డివిజన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తలకృష్ణయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, ఎం.డి అబ్దుల్ అజీజ్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, బి. నాగేశ్వర్ రెడ్డి, ఎస్‌కె షహనా బేగం, వీర్ల శ్రీనివాసులు, శాఖా కార్యదర్శులు పోతురాజు శ్రీని వాసులు, రమణయ్య, శ్రీనివాసులు, నారాయణ ఒంగోలు సుధీర్, ఎస్‌కె ఖాలేషా ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్

నేడు డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన

నెల్లూరు : రాష్ట్రంలో ప్రభుత్వం ఉపాధ్యాయ, బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించి రెండు నెలలు పూర్తయినప్పటికీఈ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడంలో విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారని, ఈ సమస్య పరిష్కారం నిమిత్తం ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వివి.శేషులు, చలపతి శర్మలు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమం 4వ తేది సాయంత్రం నిరసన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలను ఆగమేఘాలుగా నిర్వహించి వారికి జీతాలు చెల్లింపులలో నిర్లక్ష్యం వహించటం వల్ల నేడు రాష్ట్రంలో దాదాపు 50 వేల మంది ఉపాధ్యాయులకు ప్రభుత్వం జీతాలు అందజేయాలేదన్నారు. జిల్లాలో దాదాపు 3000 మంది ఉపాధ్యాయులకు జీతాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యాశాఖ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి మానుకొని ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

'జగనన్న సురక్ష' విజయవంతం : మానుగుంట

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు.గురువారం తన కార్యాలయంలో మహీధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు చాలా మంది కార్యక్రమం, జగనన్న సురక్ష అని ఆయన తెలిపారు. 11 సర్టిఫికెట్లను అందజేసినట్లు తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో 86శాతం ఇళ్లు సర్వే చేయగా 66849. మంది ధ్రువీకరణ పత్రాలు పొందినట్లు తెలిపారు. కందుకూరు నియోజకవర్గం లో అక్కడక్కడ రోడ్డు దెబ్బతిన్నాయని వాటి అభివృద్ధికి రూ. 3 కోట్లు మంజూరయ్యాయని మహీధర్ రెడ్డి తెలిపారు. రామాయపట్నం పోర్టు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మొదటి బెర్త్ లోకి షిప్పు త్వరలో వచ్చేలా పోర్ట్ బాధ్యులు నిరంతరం పనిచేస్తున్నారన్నారు.

మాట్లాడుతున్న ఎం ఎల్ ఎ మహీధర్‌రెడ్డి

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ఉలవపాడు : మండల పరిధిలో జాతీయ రహదారి పై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించే క్రమంలో గురువారం కందుకూరు డిఎస్‌పి, సిఐలు నఫీజ్ బాషా, రోడ్లను పరిశీలించారు. కరేడు ర్యాంప్ వద్ద జాతీయ రహదారికి రోడ్డు ప్రమాదాలను గురించి ఎస్ఐ బాలాజీ రెడ్డిని అడిగి తెలుసు కున్నారు. మన్నేరు బ్రిడ్జి నుండి వీరేపల్లి టవర్ వరకు జాతీయ రహదారిని పరిశీలించారు.

కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను ఫర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ (ఏపి విటియుఎస్‌సి) డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ కార్యచరణలో భాగంగా గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయం, జేమ్స్ గార్డెన్‌లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు ఆత్మకూరు హరి నారాయణ అధ్యక్షతన ఆగస్టు 7న చలో తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, సిఐటియు జిల్లా ట్రెజరర్ లక్ష్మీనరసయ్య పాల్గొని మాట్లాడారు. పలు దపాలుగా యాజమాన్యంతో ప్రభుత్వంతో పలు సార్లు చర్చలు జరిపిన విద్యుత్ కార్మికుల పట్ల యాజమాన్యం ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకి నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి విద్యుత్ సంస్థలో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిం చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పూనమల్లి కష్ణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లా యీస్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరు హరి నారాయణ, గుర్రాల నాగయ్య మాట్లాడుతూ మాట్లాడారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆరిఫ్, నాయకులు పడుగుపాడు శ్రీను, రవి, శ్రీనివాసులు, రసూల్, సునీల్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

బిఎల్‌ఒ విధుల నుంచి

అంగన్‌వాడీలకు మినహాయింపు ఇవ్వాలి

నెల్లూరు : బిఎల్ఒ విధుల నుంచి అంగన్‌వాడీలకు మినహాయింపు ఇవ్వాలని,గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అంగన్‌వాడీలకు అందజేసిన సెల్‌ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని, జిల్లా అధికారులు పరిశీలించి తిరిగి పనిచేసే ఫోన్లు అందజేయాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మకు విజ్ఞప్తి చేసింది. గురువారం కలెక్టరేట్‌లో డిఆర్‌ఓ ఛాంబర్‌లో అధికారిణిని కలిసి ప్రభుత్వం అంగన్‌వాడీలకు అందజేసిన సెల్‌ఫోన్లలో దాదాపుగా 80శాతం పనిచేయడం లేదని తెలిపారు. సమస్యను ఐసిడిఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్తే రాత్రి సమయంలో సెల్‌ఫోన్లు పనిచేస్తున్నాయని, నిద్ర మేలుక్కొని పనిచేయాలని లేకపోతే అంగన్‌వాడీలు తమ సొంత డబ్బులతో సెల్‌ఫోన్ కొనుక్కోని పని చేయాలని చెప్పడం దారుణమన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహనాబేగం, పి.స్వర్ణలత, జి.సుగుణ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనను నిరసిస్తూ ర్యాలీ

ప్రజాశక్తి-కందుకూరు : మణిపూర్ ఘటనను నిరసిస్తూ కందుకూరులో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గంతోబాటు సింగరాయకొండ, పొన్నలూరుకు సంబంధించి చిన్నపనేని పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఫాదర్ బంగ్లా నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఏపీఏపీఎంఎస్ ట్రెజరర్ పి .సుజయ్ మాట్లాడుతూ మణిపూర్ మారణకాండ సభ్య సమాజానికి తలవంపు అన్నారు. పాస్టర్లు ప్రతాప్, ప్రభా కర్ రమేష్ ,అనిల్, జయపాల్, చనమాల శ్రీధర్ ,సిహెచ్ నాగభూషణం,సిపిఎం కార్యదర్శి ఎస్ఎ గౌస్ ,వివిధ చర్చిల పాస్టర్లు ,ప్రధాన కార్యదర్శులు, క్రైస్తవ సోదరులు,పాల్గొన్నారు.

కొండ్లపూడిలో మహశక్తి

నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొండ్లపూడి గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో గురువారం నెల్లూరు రూరల్ ఎంఎల్‌ శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మునిసిపల్ ఛైర్మెన్ తాళ్ళపాక అనురాధ పాల్గొన్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరుతాయన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. వైసిపి అధికారంలోకి రాకముందు నిత్యావసర ధరలు ఎలా ఉన్నాయి ? వైసిపి వచ్చిన తర్వాత నిత్యావసర ధరలు ఎలా పెరిగాయో మహిళలకు వివరించారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

వైఎస్‌ఆర్ పోషణ కిట్లు పంపిణీ

గుడ్లూరు : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తెట్టు, మోచర్ల సచివాలయాల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఒ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. 19 మంది గర్భిణులు, బాలింతులకి వైఎస్‌ఆర్ పోషణ కిట్లు పంపిణీ చేశారు. సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడారు. అంగన్‌వాడీలు ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్ నిర్మాణం ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతోంది. సెప్టెంబర్ 7న అమ్మవారి ప్రతిష్ట జరగనుది. గురువారం అమ్మవారి ఆలయ నిర్మాణానికి కొఠారి రాగమ్మ, రాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాసులు(రాము) కోడలు రమణమ్మ రూ 50,000లు విరాళాన్ని, అయితా రామచంద్రరావు భార్య ధనలక్ష్మి రూ 51116లు విరాళాన్ని అందజేశారు. పైడిమర్రి వెంకటసుబ్బారావు భార్య భిక్షావతి సువర్ణ యంత్రానికి ఒక గ్రాము బంగారానికి గాను రూ 6251లు విరాళాలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకట రెడ్డికి అందజేశారు. తలపనేని వెంకటేశ్వర్లు,విశ్రాంత ఎంపీడీవో మాలకొండయ్య, పబ్బిశెట్టి శివ ఉన్నారు.

సమగ్ర ఓటరు జాబితాకు సహకరించాలి

నెల్లూరు : పరిపూర్ణమైన ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ లెవెల్ అధికారులకు సహకరిం చాలని కమిషనర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం స్థానిక కార్పొరేషన్‌లోని కమిషనర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత నెల 21 నుంచి బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం ఉన్న ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నారన్నారు. పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు వారికి సంపూర్ణంగా సహకరించినట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించగలమన్నారు. కాంగ్రెస్ కు చెందిన మల్లికార్జున, టి.డి.పినుంచి ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, బి.ఎస్.పి నుంచి శ్రీరామ్, సిపిఐ నుంచి షాన్‌వాజ్, సిరాజ్, తహశీల్దార్ నిర్మాలనంద బాబా, డిసిపి దేవీ కుమారి, ఈ.డి.టి మాధవి ఉన్నారు.



ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

గుడ్లూరు : గుడ్లూరు– మాచవరం మధ్యలో అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో కందుకూరు మైనింగ్ అధికారులు ఇసుక లోడు ట్రాక్టర్ ని గురువారం స్వాధీనం చేసుకొని గుడ్లూరు పోలీసులకి అప్పగించినట్లు ఎస్ఐ రాములు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటిలోని తానికొండ వారి కొష్టాలులో లోవొల్టేజ్ సమస్య తీర్చటానికి విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చెప్పట్టారు. 63కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టి దానికింద ఉన్న పాత కేబుల్ స్థానం లో కండక్టర్ ఒక 600 మీటర్స్ మార్చారు. కందుకూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టిఎం రాఘవేంద్ర రావు, కందుకూరు టౌన్ ఎఇ టివి నరసింహం ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఉలవపాడు : ఆడదాం ..ఆంధ్ర టెక్నికల్ టీములో భాగంగా గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆర్గనైజింగ్ టీం సమావేశం నిర్వహించారు. ఎంఇఒ ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. తహశీల్దా ఆర్ బ్రహ్మయ్య. ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఓ శ్రీనివాసులు, పిగిలి శ్రీనివాసులు, సుబ్బారావు, రమాదేవి, శ్రీమన్నారాయణ

LOST OF PASSPORT

I **Gattamaneni Akhil,** S/o **Gattamaneni Hari Babu,** Residing at 22-1-24, Balaji Nagar, Kovur Road, Kandukur, SPSR Nellore District, A.P. I have lost my Orizinal **Pass Port bearing No:Z3975639,** While I was going to Bank works in Kandukur Post Office centre. If anyone found please inform at the above Address.

రొట్టెల పండుగ నిర్వహణ ప్రశాంతం

నెల్లూరు : జిల్లా ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు, సిబ్బంది, కార్పొరేషన్ సిబ్బంది, కార్మికుల సమిష్టి కృషితో రొట్టెల పండుగ ప్రశాంతంగా ముగిసిందని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. గురువారం బారాషాహిద్ దర్గా ప్రాంతంలోని కార్పొరేషన్ రిస్పెషన్ సెంటర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ఎం హరి నారాయణన్ నేతత్వంలో అన్ని ప్రభుత్వ విభాగాల సహకారంతో బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగ విజయవం తమైం దన్నారు. అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలు పుతున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సిన్హా పాల్గొన్నారు.

'సిఎస్ఎస్' నిధులు ఇచ్చారు..?

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : కేంద్ర ప్రాయోజిత పథకం(సీఎస్ఎస్) కింద దేశంలోని వివిధ రాష్ట్రాలకు న్యాయపరమైన మౌలిక సదుపాయాల కోసం 2018–19లో 650 కోట్లు, 2019–20లో 981 కోట్లు, 2020–21లో 594 కోట్ల నిధులు విడుదల చేసిందా?,అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. గురువారం పార్లమెంట్‌లో ఆయన మాట్లాడారు. సంవత్సరం , రాష్ట్రాల వారీగా 2021–22, 2022–23 మరియు 2023–24లో కేటాయింపులు మరియు వినియోగించిన వివరాలు, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన వివరాలు, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాల కింద ఆంధ్రప్రదేశ్‌కు 60:40 నుండి 90:10 వరకు పెంపుపై రాజ్యసభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ సింగ్ మేఘ్వాల్ సమాధానమిచ్చారు.

జిజిహెచ్‌ఒలో అరుదైన శస్త్ర చికిత్స

నెల్లూరు : నగరంలోని సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో 19 ఏళ్ల బాలికకు క్లిష్టమైన శస్త్ర చికిత్సను అక్కడి వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో జిజిహెచ్‌లో శుక్రవారం ఆర్థోపెడిక్ డాక్టర్ల బృందం మీడియా సమావేశం నిర్వహించింది. ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ మస్తాన్‌భాషా మీడియాతో మాట్లాడారు. నిప్పో సెంటర్‌కు చెందిన పావని అనే బాలిక తన స్నేహితులతో కలిసి ఆడుకుంటున్న సమయంలో కిందపడిపోయిందన్నారు. ఆ సమయంలో ఆ బాలిక ఎడమ కాలి తొడ విరిగిపోయిందన్నారు. బాలిక తల్లిదండ్రులు కార్పోరేట్ వైద్యశాలలకు వెళ్ళినప్పటికీ నమ్మకం కలగకపోవడంతో జిజిహెచ్‌కి తీసుకొచ్చారన్నారు. అప్పటికే ఆలస్యం కావడంతో సమస్య జటిలంగా మారిం దన్నారు. నడవలేని స్థితికి ఆ బాలిక చేరిందన్నారు. జిజిహెచ్‌లోని వైద్య బృందం అన్ని పరీక్షలు నిర్వహించి పెథలాజికల్ ఫ్రాక్చర్ అయిందని గుర్తించారన్నారు. బాలిక రక్తసంబంధీకుల అంగీకారంతో డాక్టర్ మస్తాన్‌బాషా ఆధ్వర్యంలో నాలుగు గంటల పాటు ప్రొఫెసర్ రవిశంకర్, ప్రొఫెసర్ చంద్రశేఖర్ నాయుడు, డాక్టర్లు మధు, కిరణ్, భాస్కర్, దివ్య, గులాబీల సహకారంతో పావనికి ఆపరేషన్ నిర్వహించామన్నారు. పావని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి గతంలో వలే నడుస్తుందన్నారు.

గిరిజన మేయర్‌ను అవమానించారు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రొట్టెల పండుగలో నగర ప్రథమ పౌరురాలు, గిరిజన మేయర్ అయిందున అవమానించారని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర కార్పొరేషన్ పరిధిలో హైయెస్ట్ ప్రొటోకాల్ ఉన్న నెల్లూరు నగర మేయర్ నెల్లూరు నగర ప్రథమ పౌరురాలు మేయర్‌ని వైసిపి నాయకులు, అధికారులు ఘోరంగా అవమానిం చారన్నారు. రొట్టెల పండుగలో కాంట్రాక్టర్ల వైసిపి నేతల జేబులు ఫుల్లుగా కనిపించాయని, ..పొట్ట చేత పట్టుకొని వచ్చిన వ్యాపా రస్తులు జేబులు నిల్లులు పెట్టారని విమర్శించారు. అవగాహన లేని వారిని ఆలీబాబా 40 దొంగలు మాదిరిగా 72 మందితో ఒక పనికిమాలిన కమిటీని వేశారన్నారు. కాంట్రాక్టర్లు జోబులు నింపడానికి రెండు రోజుల్లో పనిచేశారన్నారు. రొట్టెల పండుగలో ఎక్కడా అధికారులు, దర్గా కమిటీ మేయర్‌ను కనీసం ఆహ్వానిం చలేదన్నారు. అధికారపార్టీ నేతలు, అధికారులు దీనికి సమాధానం చెప్పాలన్నారు. సమావేశంలో టిడిపి నేతలు కె. గందాధర్, హయద్‌బాబా, అస్లం సయ్యద్ ఉన్నారు.

IN THE HON'BLE VI ADDL PRINCIPAL FAMILY COURT JUDGE AT CHENNAI
H.M.O.P.NO.4292 OF 2022

Sunil Kumar Chandra S/o Muthu Babu ......Petitioner

Vs

Mrs. Jyosthna Maddina,
D/o Late Penchalaiah Maddina ....Respondent

To,
Mrs. P. Jyosthna Maddina,
D/o. (late) Penchalaiah Maddina,
Now residing at Jagadevipeta Village,
Indukarper Mandal,
Nellore, Andhra Pradesh.

Sub : Notice in HMOP No. 4292 of 2022 - Reg

Madam,

Please take notice that, In the above matter the Hon'ble VI Addl Principal Family Court Judge at Chennai, which was ordered notice to you by way of substituted service by way of paper publication on 09.06.2023 returnable by 10.08.2023.

Your appearance will be required in the above suit court. On that day of 10.00 A.m and submission your objection, why not aloowe HMOP.No.4292 of 2022 petition failing which the above said matter will be decided in your absence.

Sunil Kumar Chander,
Petitioner in person.

సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 ప్రకారం నోటీసు
కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 697 / 2022

కేశినేని వెంకటేశ్వర్లు - వాది
వర్సెస్
వడ్లమూడి సునీల్ కుమార్ - ప్రతివాది

టు,
శ్రీ వడ్లమూడి సునీల్ కుమార్, తండ్రి **నరసయ్య,** సాకిన్:– శాఖవరం గ్రామం మరియు పోస్టు, వలేటివారిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

అయ్యా !

పై దావా పరిహారం బాకీ రాబట్టుకొనుటకు పై దావాలో నీపైన డిక్రీ పాస్ చేయమని కోరి వాది దావా దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం పై దావా **తే07-08-2023**దికి వాయిదా వేయబడి ఉన్నది. కాన సదరు వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరుగానీ, మీ తరపున ప్లీడరు గారి గానీ హాజరై పై కోర్టులో సంజాయిషీ చెప్పుకొనవలసినది. లేనియెడల పై దావాను మీపైన ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
కె.వి. లక్ష్మీనారాయణ
వాది ప్లీడరు గారు

మహిళలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గమళ్లపాలెం గ్రామంలో మహాశక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరపత్రాలతో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల భవిష్యత్తు గ్యారెంటీ నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. అనేక పథకాలు మహిళా సంక్షేమానికి ప్రవేశ పెట్టబోతున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతో ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని గెలిపించి సత్తాను చాటాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావెళ్ల వీరేంద్ర చౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, రామచంద్రయ్య, ఈదూరు చెన్నయ్య, మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కలిగిరి: మండల కేంద్రంలో ఆత్మవారి సౌజన్యంతో రైతులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు వ్యవసాయ సహాయ సంచాలకులు జి. శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడారు.చిరుధాన్యాలలో ఇనుము, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు అధికమన్నారు. వీటిలో ఉండే అనేక రకాల పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తాయన్నారు. మన ఆరోగ్యాన్ని కాపాడతాయని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో చిరుధాన్యాలని సాగు చేసుకోవాలని వాటి సాగు విధానాలు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు పంటల ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కె. కిరణ్ కుమార్ రెడ్డి వరి, పప్పు శనగ, మినుము, ప్రత్తి, పెసర పంటలలో ఎరువులు, కలుపు యాజమాన్య పద్ధతులను వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఈ. శైలజ కుమారి మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని, వాటి ఫలితాలు ఆధారంగా ఎరువులు మోతాదు నిర్ణయించుకొని ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. మట్టి నమూనా సేకరణ పద్ధతి, పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వాటి అవశ్యకత గురించి మండల వ్యవసాయ అధికారి ఎం. సురేష్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల రైతులు, వి.ఎ.ఎలు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని డేవిస్ పేట గ్రామంలో గురువారం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని వైసిపి హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు.అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డేవిస్ పేట సర్పంచ్ మేనాటి ప్రభవతి, మాజీ సర్పంచ్ మేనాటి ప్రసాద్ రెడ్డి, వార్డు మెంబర్లు దాదాపు 100 మంది సభ్యులతో వైసిపిలో చేరారు.ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర పశుగణాభి వృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ యాదవ్, యువనేత దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు అనంతరాయునిపేట ప్రాంతానికి చెందిన రైతు వ్యవసాయ మోటార్లు దగ్ధం కావడంతో ఆ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి చిన్నపరెడ్డిలు బాధిత రైతులకు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో బాధిత రైతులు తిరిపెరెడ్డి ధనమ్మ, ఏలూరు పెద పెంచలయ్యలు ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి చిన్నపరెడ్డిలు తమ సొంత నిధులు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తన సొంత నిధులతో ఎందరికో సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఆయన స్ఫూర్తితో తామూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దగుమాటి శివకోటారెడ్డి, పుచ్చలపల్లి రాధిక, తుమ్మల త్రివేణి, తోకల తిరుపతమ్మ, నాయకులు సయ్యద్ జమీర్ బాషా, ఎండి ముజీబుల్లా, తోకల వెంకటేశ్వర్లు, గుడి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు అమ్మ హెల్ప్ లైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ పేద విద్యార్థికి 9,10వ తరగతి అయ్యే ఖర్చుని అమ్మ హెల్ప్ లైన్ చారిటబుల్ ట్రస్ట్ వారు నిధులు సమకూర్చారు. ఆ విద్యార్థి బాధ్యతను పూర్తిగా వారు తీసుకొని మంచి మెరిట్ తో చదవాలని ఉద్దేశంతో ప్రోత్సహించి ఈ సహాయం అందజేశారు.పట్టణంలో ఉన్నటువంటి తుమ్మల మదనసూదన్ అనే పేద విద్యార్థి 9,10వ తరగతి చదువుకు ఇబ్బంది పడుతున్న కారణంగా అమ్మ హెల్ప్ లైన్ చారిటబుల్ ట్రస్ట్ వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే విద్యార్థి పూర్తి చదువు బాధ్యతను వారు తీసుకున్నారు.ట్రస్ట్ సభ్యులు మండల డెవలప్మెంట్ ఆర్గనైజర్ పఠాన్ ముజీబ్ మాట్లాడుతూ ఈ విద్యార్థి ఆర్థిక పరిస్థితి సరిగా లేనందువలన మా ట్రస్ట్ వారు 9, 10వ తరగతి చదువుటకు పూర్తిగా ఆర్థిక సహాయం అందిస్తారని తెలియజేశారు. ఎవరైనా పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే 9246999994 వారి దృష్టికి ఈ నెంబర్ ద్వారా తీసుకొని రావచ్చని తెలిపారు. ఎవరైనా ట్రస్ట్‌కి సహాయం చేయదలుచుకుంటే ఇదే నెంబర్ కి ఫోన్ పే ఉందన్నారు. ఆర్థిక సాయం చేయాలనుకున్నవారు చేయగలరని తెలియజేశారు. స్కూల్ యాజమాన్ గార్లపాటి సురేష్ బాబు మాట్లాడుతూ ట్రస్ట్‌కి ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి విద్యార్థులను ఇంకా ఎక్కువ మందిని ఆదుకోవాలని కోరారు. వారి ఆశీస్సులు ట్రస్ట్‌కి ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ట్రస్టువారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఆర్గనైజర్ అనంత్, సభ్యులు ఆనంద్, ఇలాహి, యువ అజయ్, ప్రణయ్, షాహిద్, రాము తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మహిళలపై హింసను ఆపాలి

ప్రజాశక్తి-కావలి రూరల్: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపేందుకు ప్రధానమంత్రి మోడీ పూనుకోవాలని,రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న అరాచక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో మానవహారం నిర్వహించారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.శ్రీనివాసులు ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ,90రోజుల నుంచి మణిపూర్‌లో మైతే, కుకి తెగలమధ్య మొదలైన హింసకాండవల్ల 150 మంది హత్య చేయబడ్డారని, ప్రతి రోజూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని తెలిపారు. అనేకమంది కుకి తెగకు సంబంధించిన గిరిజనుల గృహాలను తగలబెట్టారని, ఇంత విధ్వంసం జరుగుతున్నా ప్రధాని మోడీ కానీసం స్పందించకపోవడం చూస్తే మణిపూర్లో జరుగుతున్న హింసకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అండదండలతో జరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. తక్షణం మాణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సూర్య,ఉదయ్ కుమార్ కావలి పట్టణ కమిటీ సభ్యులు అజయ్ కుమార్,రాకేష్, సాయి, వాసు, మవీన్, పాల్గొన్నారు.

పలువురు టీడీపీ నేతలకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి.: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌లు కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడుతో కలిసి గురువారం పర్యటిం చారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,హైకోర్టున్యాయవాది మువ్వల వెంకట నారాయణ ఉత్తర క్రియలకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఇటీవల మాతవియోగానికి గురైన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పోతుగుంట అలేఖ్యను పరామర్శించారు.నెల్లూరుపార్లమెంటు ఉపాధ్యక్షులు సీనియర్ టిడిపినాయకులు మన్నవ రవిచంద్ర సతీమణి మన్నవ విజయ కుమారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తెలుగుదేశం పార్టీ 10వ వార్డు నాయకులు అలీ శ్రవణానందం ఉత్తర క్రియలకు హాజరై వారి కుటుంబానికి సానుభూతిని తెలియ జేశారు.వారితోపాటు నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

క్రీడలను సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న ఎంపీడీఓ ఏవి మోహన్ రావు

ప్రజాశక్తి-కావలి రూరల్

మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న (ఆడుదాం ఆంధ్ర క్రీడలు) అక్టోబర్ రెండవ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. మండలంలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎంపీడీఓ ఏవి మోహన్ రావు కోరారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మాధవరెడ్డి,ఎంఇఒ వెంకటసుబ్బయ్య, డివైఇఓమండల కోఆర్డినేటర్ పి.చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని యువతీ యువకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 17 సంవత్సరాలు నిండిన వారు అందరూ ఈ క్రీడల్లో పాల్గొనవచ్చని తెలిపారు. క్రీడలు ఆడదలచిన వారు మొదటిగా సచివాలయం, వార్డు స్థాయిలోనూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.ఈ రిజిస్ట్రేషన్ మీ ఆధార్ కార్డు తోటి మీ సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలు స్త్రీ పురుషులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ ,మొదలగు క్రీడ అంశాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ సదవకాశాన్ని మండలంలోని యువతీ యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం మండల కో-ఆర్డినేటర్ పి.చిరంజీవి సెల్ నెంబర్ 9490247854 కి లేదా పీడీ జెడ్‌పి హైస్కూల్ వారిని సంప్రదించాలని తెలిపారు.

బిట్రగుంట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులతో, వ్యాయామ ఉపాధ్యాయులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుబ్బారావు మాట్లాడుతూ క్రీడలు ఎలా నిర్వహించాలి అనే విషయం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించామన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడలు జరుగుతాయని తెలిపారు.ఆ క్రీడల్లో ప్రతి గ్రామం నుంచి 17 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపామన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ,పంచాయతీ కార్యదర్శులు కలిసికట్టుగా ఉండి ఆ గ్రామస్థాయిలో క్రీడలు జరిపి వాటిలో గెలుపొందిన వారిని మండల, డివిజన్ స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడతారని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జయలక్ష్మి, నరసింహారావు ,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-ఉదయగిరి

జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నింపారని నియోజక ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. నెల కాల వ్యవధిలోనే పేద ప్రజలకు అవసరమై 11 రకాల సర్టిఫికెట్లను పూర్తిగా ఉచితంగా అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి చేసి చూపిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం కూడా ఆయన సంక్షేమ పథకాలను అనుసరించడం జరుగుతుందని

గుర్తు చేశారు.కార్యక్రమంలో యువజన నాయకులు మేకపాటి అభినయ రెడ్డి, జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, సర్పంచులు కల్లూరు వెంకటేశ్వర రెడ్డి, కొల్లుబోయిన కష్ణ, ఎంపీటీసీలు సుభహాన్, గొల్లపల్లి తిరుపతయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు సుభాని, నాయకులు ఓబుల్ రెడ్డి, అశోక్ కుమార్, మట్ల లక్ష్మయ్య, రామయ్య, సుభాని, ఇత్తడి రమణయ్య, షర్ఫుద్దీన్, పెంచలయ్య, సురేష్, ఏడుకొండలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ఉపయోగం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కోరి పథకాలను ప్రవేశపెడుతున్నారని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు దరిచేరేలా అవసరమైన ధ్రువీకరణపత్రాలు అందచేయడం కోసం ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష జగనన్న సంక్షేమ పాలనకు నిదర్శనమని వైఎస్సార్సీపీ నేతలు పేర్కొన్నారు.గురువారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వైసిపి మండల కన్వీనర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి లబ్దిదారునికి అందచేయాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 24 నుంచి జూలై 31వ తేది వరకు ఐదువారాల పాటు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వివరించారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి రూరల్: మండల పరిధిలోని మన్నంగిదిన్నె అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ టి.శారద, సర్పంచ్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎ.విజయలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ అఖిల పాల్గొని మాట్లాడారు. ప్రతేడాది ఆగస్టు ఒకటి నుంచి 7వ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం పరిపాటిగా వస్తుందన్నారు అందులో భాగంగా ఇవాళ ఈ కార్యక్రమం ప్రారంభించా మన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ కె సుప్రజ, ఎఎన్ఎం నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు సుమలత, దేవ కరుణ, రాజ్యలక్ష్మి, గ్రామంలోని గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.

కావలి రూరల్‌లో

కావలి

స్థానిక క్రిస్టియన్ పేట సెక్టార్ -1పరిధిలోని మున్సిపల్ పాఠశాల ఆవరణలోని అంగన్ వాడీ కేంద్రంలో తల్లీ పాల వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "వై.ఎస్.ఆర్. పోషణ పథకం కింద 10రకాల పోషకాహార పదార్థాలను టేక్ హోం రేషన్(టి.హెచ్.ఆర్.)రూపంలో ఎఫ్.ఆర్. ఎస్. యాప్ ద్వారా కావలి ఐసిడిఎస్ సిడి పి ఓ కె.సౌజన్య ఆధ్వర్యంలో గురువారం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కలికి శ్రీనివాసులు రెడ్డి, గిరీష్ రెడ్డి, శివప్రియ, వై.సి.పి. నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్త వై. సావిత్రి, గర్భిణులు, బాలింతలు,సెక్టార్ సూపర్‌వైజర్, ఎం.ఎస్.కె., ఆశా, ఎఎన్.ఎం.తదితరులు పాల్గొన్నారు.

కావలిలో

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని దుర్గం పల్లిలో నాడు నేడు పేజ్ 2జరుగుతున్న పనులను విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు ఉదయగిరి పాఠశాలల సముదాయ చైర్మన్ వి బాలకేశవులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న సిబిఏ -1 పరీక్షలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మనబడి నాడు నేడు నేడు పేస్ 2పనులు నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జాఫర్ అహ్మద్ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

దళిత నాయకుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి: ఇటీవల మృతి చెందిన దళిత వైసిపి నాయకులు ఆర్.సుందర బాబు కుటుంబాన్ని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి యువ నాయకులు అభినయ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గురువారం స్థానిక అరుంధతియపాలెంలోని మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మతికి గల కారణాలను అడిగి తెలుసుకొని సీనియర్ కార్యకర్త మతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన వెంట గాజుల తాజుద్దీన్, అక్కి భాస్కర్ రెడ్డి బాలగురవయ్య, హజరత్తయ్య, రాజాలు ఉన్నారు.



లారీని ఢీకొట్టిన కారు
ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కావలి రూరల్: వెళుతున్న లారీని వెనుక నుంచి కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన ముసునూరు జాతీయ రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై గురువారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల నుంచి తిరుమలకు దైవ దర్శనానికి వెళుతుంది. ముసునూరు జాతీయ రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ముందు వెళుతోన్న లారీ వెనుక వైపు కారు ఢీకొంది. ఈ ఘటనలో కారులోని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు 108కు సమాచారం అందజేశారు. వెంటనే 108 ప్రమాదస్థలానికి చేరుకుంది. గాయపడిన వారిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. క్షతగాత్రులను108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలానికి కావలి రూరల్ ఎస్ఐ సుమన్ చేరుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిత్రపటాల ప్రదర్శన జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ప్రముఖ చరిత్ర కారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ సౌజన్యంతో భారత స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాల ప్రదర్శన ఈనెల ఆగస్టు 6 ,7, 8 తేదీలలో నెల్లూరు పట్టణం లోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఆవాజ్ జిల్లా నాయకులు పి.ఎజ్దానీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. గురువారం పట్టణంలోని పలు ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. .కార్యక్రమంలో ఆవాజ్ మండల కమిటీ సభ్యులు పి .మస్తాన్, పి.అస్గర్ , ఎస్.కె బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రంలో ఓపెన్ క్లస్టర్ నిర్వహించగా రైతులు 348 పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకొచ్చారు. వీటిలో 321బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వీటిలో 26బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. ఎన్ఎస్ 08ఎన్ బి 18ఉన్నాయి.అధిక బరువుతో ఉన్న01పొగాకు బేలును వేలానికి తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర 270రూపాయలు కాగా కనిష్ట ధర 150రూపాయలు.సగటు ధర247.55నమోదు, వేలం లో 12మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

వాల్ పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆగస్ట్ 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గురు వారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. డివిజన్‌లోని కాంట్రాక్టు కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్‌లు, ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యు ఇఇయు నాయకులు జి.వి శివప్రసాద్, విజయ రామిరెడ్డి, మస్తాన్, నరసింహారెడ్డి, ఓంకార్, డివిజన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యవంతమైన భావితరాల కోసం ఖర్చుకు వెనకాడకుండా పౌష్టికాహారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా అందచేస్తు న్నారని, గర్భిణులు, బాలింతలు టేక్ హోం రేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ అన్నారు. గురువారం 17వ వార్డు పరిధిలోని అంగన్ వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కిట్లను అందజేశారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా అంగన్ వాడీలు కృషి చేయాలని ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఎండి సంతోష్‌రావుకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి: ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్.పరిధిలోని 7636మంది జూనియర్ లైన్ మెన్ గ్రేడ్ -2 లను గురువారం వారి ప్రొబేషన్ 2సంవత్సరాల కాలం పూర్తయినందున రెగ్యులర్ చేస్తూ, చైర్మన్ మానేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు ఉత్తర్వులు పంపారు. ఈ సందర్భంగా జె ఎల్ ఎం -2 లను వై ఎస్ ఆర్ విద్యుత్ యూనియన్ నెల్లూరు రీజనల్ అధ్యక్షులు ఏ. కోటేశ్వరరావు అభినందించారు. జె ఎల్ ఎం-2లుగా వారిని 2సంవత్సరాల క్రితం నియమించారు. ఎపిఎస్‌పిడిసిఎల్ 2500మంది, వారందరిని రెగ్యులర్ చేసిన సి ఎం డి సంతోషరావుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డికి ఆయన కార్మికుల తరుపున ధన్యవాదాలు కతజ్ఞతలు తెలియజేశారు.

పలుచోట్ల గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-బిట్రగుంట: మండలంలోని ఇసుకపల్లి శంభుని పాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా156వ రోజు చేరిందన్నారు. ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందా యన్నారు.కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, స్థానిక నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: నగర పంచాయతీలోని 17వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నిర్వహించారు. నేటికీ 90 వేల గడపలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులు పరస్పరం తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయను అభినందనీయమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎమ్మెల్యే వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ప్రభుత్వం అందించిన పథకాలు ప్రజలకు వివరించడం అరుదైన విషయం అన్నారు.14, 15,వార్డులకు సంబంధించి కాలువకు మోహన్ బాబు హాస్పిటల్ వద్ద నుండి వెంకటేశ్వర స్వామి గుడి వరకు ప్రొటెక్షన్ వాల్ కవర్ స్లాబ్ తో కోటి రూపాయల నిధులతో ఆధునికరణ చేయబోతున్నామన్నారు.ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన 10 రోజులలోనే సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేశామన్నారు. రెడ్డిపాలెం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అనే గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేవుని ఆశీర్వాదం జగన్మోహన్ రెడ్డి పై ఉందని తెలిపారు.

Before The I Addl. Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 577 / 2021

Mannepalli Ramesh - Claimant
Vs
1. APSRTC, Rep.by its Managing Director, Bus Bhavan, Vijayawada.
and 3 others - Respondents

Notice

To,
R1. **APSRTC,** Rep. By its Managing Director, Bus Bhavan, Vijayawada.
R2. **Vanipenta Sujatha,** W/o Late **Audiseshaiah,**
R3. **Vanipenta Ramesh,** S/o Late **Audiseshaiah,** Being minor rep. by his mother and Guardian 2nd respondent **Vanipenta Sujatha,**
R4. **Vanipenta Santha Kumar,** S/o Late **Audiseshaiah,** Being minor rep. by his mother and Guardian 2nd respondent **Vanipenta Sujatha,**
R2, R3 and R4 are Residing at Degapudi Village, Podalakur Mandal, SPSR Nellore District.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే22-08-2023**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సిహెచ్.శ్రీధర్ రావు, బి.కాం., ఎల్.ఎల్.బి., క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the 1st Addl. District Judge, Nellore
I.A.No. 92 / 2022
O.S.No. 269 / 2011

1. **Devireddy Usha Reddy,** and 2 others ...Petitioners/ Plaintiffs
Vs
1. Pitti Raghava Reddy and 161 others ...Respondents/ Defendants
163. **Vanki Audemma**
164. **Vanki Penchalaiah**
165. **Obu Prameela**
166. **Obu Prabhavathi**
167. **Gotham Vijaya Latha**
- Respondents / Proposed Parties / LRs deceased 6th Defendant

Notice

R163. **Vanki Audemma,** W/o Late **Audiseshaiah,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.
R164. **Vanki Penchalaiah,** S/o Late **Audiseshaiah,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.
R165. **Obu Prameela,** W/o **Venkateswarlu,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.

పై నెంబర్న పిటిషనర్లు/వాదులు పై దావా **O.S.No.269/2011** లో 6వ ప్రతివాది అయిన **వంకి ఆదిశేషయ్య** గారు చనిపోయినందున ఆయన వారసులుగా మిమ్మల్ని దావాలో ప్రతివాదులుగా చేర్చుమని కోరుతూ పై తెలిపిన కోర్టులో LRs పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే17-08-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారాగానీ పైతెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడలకేసు మీపరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్సి., బి.ఎల్., పిటిషనర్లు / వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the 1st Addl. District Judge, Nellore
I.A.No. 91 / 2022
O.S.No. 269 / 2011

1. **Devireddy Usha Reddy,** and 2 others ...Petitioners/ Plaintiffs
Vs
1. Pitti Raghava Reddy and 161 others ...Respondents/ Defendants
163. **Vanki Audemma**
164. **Vanki Penchalaiah**
165. **Obu Prameela**
166. **Obu Prabhavathi**
167. **Gotham Vijaya Latha**
- Respondents / Proposed Parties / LRs deceased 6th Defendant

Notice

R163. **Vanki Audemma,** W/o Late **Audiseshaiah,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.
R164. **Vanki Penchalaiah,** S/o Late **Audiseshaiah,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.
R165. **Obu Prameela,** W/o **Venkateswarlu,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.

పై నెంబర్న పిటిషనర్లు/వాదులు పై దావా **O.S.No.269/2011** లో 6వ ప్రతివాది అయిన **వంకి ఆదిశేషయ్య** గారు చనిపోయినందున ఆయన వారసులుగా మిమ్మల్ని చేర్చుమని పిటిషన్ సమయానికి వేయనందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే17-08-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారాగానీ పైతెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడలకేసు మీపరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్సి., బి.ఎల్., పిటిషనర్లు / వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the 1st Addl. District Judge, Nellore
I.A.No. 90 / 2022
O.S.No. 269 / 2011

1. **Devireddy Usha Reddy,** and 2 others ...Petitioners/ Plaintiffs
Vs
1. Pitti Raghava Reddy and 161 others ...Respondents/ Defendants
163. **Vanki Audemma**
164. **Vanki Penchalaiah**
165. **Obu Prameela**
166. **Obu Prabhavathi**
167. **Gotham Vijaya Latha**
- Respondents / Proposed Parties / LRs deceased 6th Defendant

Notice

R163. **Vanki Audemma,** W/o Late **Audiseshaiah,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.
R164. **Vanki Penchalaiah,** S/o Late **Audiseshaiah,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.
R165. **Obu Prameela,** W/o **Venkateswarlu,** Resident of Opp. Rajarajeswari Temple, Nellore City-524004.

పై నెంబర్న పిటిషనర్లు/వాదులు పై దావా **O.S.No.269/2011** లో 6వ ప్రతివాది అయిన **వంకి ఆదిశేషయ్య** గారు చనిపోయినందున ఆయన వారసులుగా మిమ్మల్ని చేర్చుమని పిటిషన్ సమయానికి వేయనందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే17-08-2023 ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారాగానీ పైతెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడలకేసు మీపరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్సి., బి.ఎల్., పిటిషనర్లు / వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.